క్లుప్తంగా

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్



మాట్లాడుతున్న నందీశ్వర్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): ప్రభుత్వ శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయని వీటిని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్నారంలోని 261 సర్వేనంబర్‌లో రూ.వేల కోట్లను దండుకునేలా స్థానిక నాయకులు, అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే నియోజకవర్గంలోని అన్ని భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



టోర్నీని ప్రారంభిస్తున్న సంజీవ్‌రెడ్డి

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్దలో క్రికెట్ టోర్నీని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో నైపుణ్యాన్ని పెంచడంతో పాటు స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటమి, సహజమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, గుండేరావు, నారాయణజాదవ్, జ్ఞానేశ్వర్, కె. శ్రీకాంత్‌రెడ్డి, బానాపూర్‌రాజు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లయ్య

జోగిపేట(అందోల్): మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జోగిపేట మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య అన్నారు. మంగళవారం జోగిపేటలో షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆడపిల్లల పెళ్లిలకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మన్సాన్‌పల్లి మల్లికార్జున్, కోఆప్షన్ సభ్యులు ఎండీ ఫైజల్, ఖలీల్, బీఆర్ఎస్ నాయకుడు షకీల్, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

భారత లీడ్ చాంపియన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కొండాపూర్(సంగారెడ్డి): హైదరాబాద్‌లో జరిగిన భారత లీడ్ చాంపియన్ పోటీల్లో సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్, సైన్స్, కోడింగ్, లిటిల్, క్విజ్ చాంప్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా సెయింట్ ఆంథోనీస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు హ్యారీ, గౌతంలు ప్రతిభ కనబర్చినట్లు చైర్మన్ ఆంథోనీ రెడ్డి తెలిపారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గవర్నర్‌కు స్వాగతం పలికిన శ్రీకాంత్ గౌడ్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీకాంత్ గౌడ్

పటాన్‌చెరు: వికారాబాద్ జిల్లాకు వెళ్తున్న గవర్నర్ తమిళిసాయి సౌందరరాజన్‌ను మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మిథున్ రెడ్డి, ఉదయ్ బాబు, మోహన్, పాల్గొన్నారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

కొండాపూర్(సంగారెడ్డి): గడ్డపోతారం పారిశ్రామికవాడ మైలాన్ యూనిట్–1లో ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు ప్రకటనలో డిమాండ్ చేశారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: అన్ని గ్రామాలు, తండాల అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. ర్యాకల్‌కు 'మన ఊరు మనబడి' కి ఉన్నతపాఠశాలకు రూ.37లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.25లక్షలు, సీసీ రోడ్డుకు రూ.10లక్షలు, ర్యాకల్ నుంచి పలుగు తండా వరకు తారు రోడ్డు పునరుద్ధరణకు రూ.1.54కోట్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పరమేశ్వర్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు రవీందర్ నాయక్, సాయాగౌడ్ తదితరులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శాలువా కప్పి సన్మానించారు.

ఖేడ్ నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.11.65కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచించారు. ఎంపీపీ చాందీబాయి, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జగన్‌చారి, రమేష్ చౌహాన్, పరమేశ్వర్, వైద్యాధికారి డా.రాజేశ్వర్, ఏపీఎం టిక్యానాయక్ పాల్గొన్నారు.

రుణమాఫీ వెంటనే చేయాలి



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): తక్షణమే రూ.లక్ష రైతు రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రుణమాఫీ ప్రకటనలు చేస్తుందే తప్ప అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీ చేయడంతో పాటు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు కౌలు రైతులకు అమలు చేయాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, నాయకులు శ్రీనివాస్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు



జిన్నారం సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ



పుల్‌కల్‌లో మాట్లాడుతున్న మంజుశ్రీ

పుల్‌కల్(అందోల్): కంటి వెలుగును విజయవంతం చేసి అంధత్వ నివారణకు కృషిచేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్లోల్ల మంజుశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, పీహెచ్‌సీ డాక్టర్ స్వర్ణలత పాల్గొన్నారు.

మనూరు(నారాయణఖేడ్): మనూరులో 11న కంటి వెలుగు ప్రారంభమవుతుందని ఎంపీడీవో షాజిలోద్దీన్ మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఎంపీపీ కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పుష్పాబాయి హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.

జహీరాబాద్: కంటి వెలుగు పథకం పేదలకు వరంలాంటిందని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, జెడ్పీసీఈఓ ఎల్లయ్య, ఆర్డీఓ రమేష్‌బాబు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): కంటివెలుగును విజయవంతం చేయాలని ఎంపీపీ రవీందర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్, డీఎల్‌పీవో సతీష్, ఎంపీడీవో రాములు, వైద్యురాలు నిహారిక సూచించారు.

బొల్లారంలో :

బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి, కమిషనర్ రాజేంద్రకుమార్‌లు కంటివెలుగు వివరాలను కౌన్సిలర్లకు వివరించారు.

రాయికోడ్(అందోల్): కంటి వెలుగు 18నుంచి ప్రారంభమవుతుందని మండల ప్రత్యేకాధికారి జగదీష్, ఎంపీడీవో వెంకటేశంలు తెలిపారు. రాయికోడ్‌లోని ఐకేపీ సమావేశ మందిరంలో వారు మాట్లాడుతూ మండలానికి రెండు వైద్య బృందాలను కెటాయించినట్లు తెలిపారు. కంటివెలుగును విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్ సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ నిఖిల, ఏపీఎం నర్సింలు, సర్పంచ్‌లు కేధారినాథ్ పాటిల్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు అబేద్‌మియా పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కంటి వెలుగు చేపడుతుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. సిర్గాపూర్ మండల పరిషత్‌లో కంటి వెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. జెడ్పీటీసీ రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రయగబాయి, ఎంపీడీవో సుజాత, డాక్టర్ విజయ్ కుమార్, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, జంగం స్వప్న, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాల య్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగ నిర్మల, జెడ్పీటీసీ సుప్రజ, ఎంపీపీ సుష్మశ్రీ ఎంపీడీవో బాన్సిలాల్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ నిర్మల, డాక్టర్ మనోహర్, హెల్త్ అసిస్టెంట్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న మహేందర్ రెడ్డి

నర్సరీ పనుల్లో వేగం పెంచాలి

కంది(సంగారెడ్డి): హరితహారంలో భాగంగా వన నర్సరీ పనుల్లో వేగం పెంచాలని ఎంపీవో మహేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన వన నర్సరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంలో నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా నీటిని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

'అమ్మో.. ఆ రోడ్లు'



అలియాంజ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన లైట్లు

సాక్షి ఎఫెక్ట్..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులపై జరుగుతున్న ప్రమాదాలపై గత నెల 29న 'అమ్మో.. ఆ రోడ్లు'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అలియన్స్ చౌరస్తాలో ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణ సంస్థ సహకారంతో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేశారు.

25 మందికి కోవిడ్ పరీక్షలు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 25 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగటివ్ వచ్చినట్లు వైద్య సిబ్బంది మనోహర్ తెలిపారు. ఆర్టీపీసీఆర్ 23 మందికి నిర్వహించినట్లు తెలిపారు.

పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి

వెన్నవరం భూపాల్ రెడ్డి



మాట్లాడుతున్న భూపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ శాసనమండలి ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ. 8 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యాకు దూరం కాకుండా చదువుకోవాలని నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో జూనియర్ కళాశాలను మంజూరు చేయించినట్టు చెప్పారు. సుమారు 30 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాల ప్రస్తుతం వెయ్యి మంది విద్యార్థులు ఉండడం ఆనందంగా ఉందన్నారు. నిత్యం కళాశాలను సందర్శిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. విద్యాదానం కన్నా గొప్పది మరొకటి లేదని ఆయన తెలిపారు. డబ్బు, హోదా శాశ్వతం కాదని సమాజానికి చేసే మంచి పనులే చిరస్థాయిగా నిలుస్తాయని ఆయన వివరించారు. మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, గ్రంథాలయాల డైరెక్టర్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బూరుగడ్డ నగేష్, వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, వెన్నవరం మోహన్ రెడ్డి, పరమేష్ యాదవ్, విజయ్ కుమార్, విట్టల్, యాదయ్య, పారిశ్రామికవేత్త విఎల్ఎన్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- నీటి సమస్య తలెత్తకుండా చర్యలు
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): గ్రామాల అభివృద్ధే లక్ష్యమని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం హత్నూర మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షుడు నర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. హత్నూరలో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం త్వరితగతిన ప్రతిపాదనలు ఇవ్వాలని ఆర్‌అండ్‌బీ ఈఈకి ఎమ్మెల్యే ఆదేశించారు. కాసాల పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి సభలో ఆగ్రహానికి లోనయ్యారు. ఖానాపూర్ సర్పంచ్ పదవికి సైతం రాజీనామా చేస్తామని సభలోనే పేర్కొన్నారు. దీంతో కొంతసేపు సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని దామోదర్ రెడ్డిని సంజాయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంజనేయులు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో శారదా దేవి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా తడి, పొడి, హానికరమైన చెత్తపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి, చెత్తను వేరు చేయకపోతే వివిధ రకాల వ్యాధులు ప్రబలడంతో పాటు భూ కాలుష్యమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. తడి, పొడి, చెత్తతో ఎరువులు తయారు చేసుకోవచ్చని దీంతో ఆదాయం సంపాదించొచ్చని పేర్కొన్నారు. ప్రజలు బహిరంగంగా ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి అధ్యక్షతన కంటి వెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 18నుంచి ప్రారంభమై మే 23వ వరకూ కంటి వెలుగు నిర్వహిస్తారని తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

సీఐటీయూ ఉపాధ్యక్షుడు రాజయ్య

జిన్నారం(పటాన్‌చెరు): కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేస్తున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య తెలిపారు. అఖిల భారత 17 మహాసభల సందర్భంగా బొల్లారం, బొంతపల్లి పారిశ్రామిక వాడల్లో పలు పరిశ్రమల వద్ద మంగళవారం జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేలా తాము పోరాటాలు చేస్తున్నామన్నారు. యాజమాన్యాలు కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేలా పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ 'రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

పటాన్‌చెరు టౌన్: రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: కారు, జీపు నిలుపుదలకు స్థలం కేటాయించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డ్రైవర్లు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, మోటార్ డ్రైవర్స్ యూనియన్(సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు మహిపాల్‌లు మాట్లా డారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు బస్వరాజ్, ఖతర్, బకాష్, శ్రీకాంత్, తర్బేజ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వం రవాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. జీపు జాత పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, శేఖర్, యూనియన్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సాబేర్, కృష్ణ, పాషా, శేఖర్, చంద్రమౌళి, ఖాదీర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

◆ ఆయుష్ వైద్యశాలలో మూలికా వనం ఏర్పాటు చేయాలి

కంగ్టి(నారాయణఖేడ్): ఆయుష్ వైద్యశాలలో మూలికా వనం (హెర్బల్ గార్డెన్) ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటినట్లు డాక్టర్ నారాయణరావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 16 రకాల ఔషధ మొక్కలు నాటాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

◆ మామిడి సాగుపై అవగాహన

జహీరాబాద్: మామిడి తోటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం రంజోల్ గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత, హార్టికల్చర్ అధికారి అనూషరెడ్డిలు మామిడి తోటల్లో అనుసరించాల్సిన విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రదీప్‌కుమార్, నర్సరీ నిర్వాహకులు సతీష్, రైతులు సంగారెడ్డి, హసన్‌మియా, దేవరాజ్, వెంకట్‌రెడ్డి, కృపారావు, బస్వరాజ్, మాణయ్య, సలీం, ఫిరోజ్, గుడ్డు, సుందర్, ప్రభాకర్‌రెడ్డి, తారక్‌నాథ్, రాజు పాల్గొన్నారు.

◆ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

జోగిపేట(అందోల్): ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జోగిపేటలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు 1న వేతనాలు విడుదల చేయకుండా 15వరకూ వేతనాల కోసం ఎదురు చూసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. జిల్లా ఉపాధ్యాక్షుడు నాసర్‌పటేల్, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ సాయిలు చారి, మండల అధ్యక్షుడు చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సర్ఫరాజ్ అలీ, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, కార్యదర్శి మహమ్మద్ సిరాజ్, రఘురామ్ రెడ్డిలు పాల్గొన్నారు.

◆ సాగుచేస్తున్న రైతుకే భూమి ఇవ్వాలి

మునిపల్లి(అందోల్): 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతుకే భూమి ఇవ్వాలని తీన్మార్ మల్లన్న టీం సభ్యులు రమేశ్ యాదవ్ సోలార్ పరిశ్రమ నిర్వాహకులను కోరారు. మంగళవారం మండలంలోని పెద్దచల్మెడ గ్రామానికి చెందిన నల్లోల అంజయ్యకు చెందిన ఎకరా 18 గుంటల భూమి విషయంలో ఆర్ఐ శ్రీనివాస్ సోలార్ పరిశ్రమ నిర్వాహకులతో మాట్లాడారు. సంక్రాంతి తర్వాత సర్వే చేసి రైతుకు భూమి ఇప్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు జగదీశ్వర్, శ్రీశైలం, వీరన్న, ప్రభు పాల్గొన్నారు.

◆ 'పెన్షనర్ల డిమాండ్లు పరిష్కరించాలి'

పటాన్‌చెరు టౌన్: పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని పటాన్‌చెరు భవిష్యనిధి కార్యాలయం ఎదుట ఎన్ఏసీ (నేషనల్ అజిటేషన్ కమిటీ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పీఎఫ్ అధికారులకు తమ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బుచ్చయ్య, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలి

ఝరాసంగం(జహీరాబాద్): బర్దీపూర్ గ్రామంలో శ్మశాన వాటిక స్థలాలు కబ్జాకు గురి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. మంగళవారం సర్పంచ్ శివలక్ష్మి డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో శ్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైందన్నారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకుని శ్మశాన వాటిక స్థలంలో సర్వే చేయించి, హద్దులు ఏరాటు చేయాలని కోరారు. వినతి ప్రతం అందించిన వారిలో కృష్ణ, నాగన్న పాటిల్, సుభాష్ పాటిల్, బస్వరాజ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి

కొండాపూర్ (సంగారెడ్డి): రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 2009లో రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 216 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. నేటికీ వారికి రాజీవ్ గృహకల్ప ఇల్లు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు షబ్బీర్, బాలరాజు, మల్లేశం, రాము, పంతులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

సంగారెడ్డి టౌన్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కృష్ణ సూచించారు. మంగళవారం సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాదిలో సీసీ కెమెరాలు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్టణ మాణిక్యం, కానిస్టేబుల్ కిష్టప్ప పాల్గొన్నారు.

◆ ఎండీ ఇంతియాజ్ అలీఖాన్ నియామకం

నారాయణఖేడ్: అంబేద్కర్, పూలే సేవాసమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎండి ఇంతియాజ్ అలీఖాన్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రహీం, పండరిలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్‌అలీఖాన్ మాట్లాడుతూ తమ జిల్లాలో సంఘం జిల్లా, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేసి సంఘం బలోపేతంతోపాటు వివిధ వర్గాల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. నాయకులు కృష్ణ, నర్సింహులు, షఫీ పాల్గొన్నారు.

◆ కురుమలు ఆర్థికంగా ఎదగాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: కురుమలు ఆర్థికంగా ఎదగాలని సంఘం చౌటకుర్ అధ్యక్షుడు మల్లేశం సూచించారు. మంగళవారం సివంపేటలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కురుమలు ఆర్థికంగా బలపడి, రాజకీయంగా ఎదగాలని కోరారు. కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీశైలం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ ఘనంగా అంగారక చతుర్థి వేడుకలు

పటాన్‌చెరు టౌన్: అంగారక చతుర్థి పురస్కరించుకొని రుద్రారంలోని గణేష్ గడ్డ దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి గణనాథుడికి తేనేతో ప్రత్యేక అభిషేకం చేసినట్లు ఆలయ అర్చకులు సంతోష్ జోషి, జగదీశ్వర్ స్వామి, చంద్రశేఖర్, సతీష్, తెలిపారు.

◆ ముగ్గుల పోటీలు

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని ముర్కుంజాల్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పురస్కరించుకొని మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జ్ఞానేశ్వర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి పరీక్ష ప్యాడ్‌లు, కంబాక్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అజీమోద్దీన్, యువకులు జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్, దినేష్, తుకారం, రాజు, యాదు తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం



సమస్యలు వివరిస్తున్న సభ్యులు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ప్రవీణ అధ్యక్షతన నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు వారి నివేదికలను సభకు వివరించారు. ఆయా శాఖల అధికారులు డిప్యూటేషన్‌పై ఇతర మండలాలకు వెళ్లడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని సభ్యులు ఆరోపించారు. గుమ్మడిదల నుంచి కానుకుంట రోడ్డు విస్తరణకు రూ.1.5 కోట్లు మంజూరైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేరని సభ్యులు ఆరోపించారు. అన్నారంలోని 261సర్వే నెంబర్‌లో కబ్జాకు గురైన 44 ఎకరాల భూమిని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి కేటాయించాలని సభ్యులు అధికారులను కోరారు. ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్‌లు సభదృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించాలన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మునిపల్లి(అందోల్): మాడల్ స్కూల్లో ఆరో తరగతి, 7వ తరగతి, పదోతరగతిలో ప్రవేశాల కోసం ఖాళీగా ఉన్న సీట్లకు 2023–24కు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మునిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు.